క్లుప్తంగా

'యాదవుల మధ్య చిచ్చు పెడుతున్న బీఆర్‌ఎస్'

వేములపల్లి : గొర్రెల పంపిణీలో బీఆర్‌ఎస్ నాయకులు తమకు అనుకూలమైన వారికే కేటాయిస్తూ యాదవుల మధ్య చిచ్చు పెడుతున్నారని యాదవ సంఘం అధ్యక్షుడు రాచమల్ల చినసైదులు అన్నారు. మంగళవారం గొర్రెల పంపిణీలో జరుగుతున్న అక్రమాలను ఖండిస్తూ సల్కునూరు గ్రామంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం నల్లగొండలో కలెక్టర్, జేడీఏలకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల శ్రవణ్, సురేష్, వెంకన్న, ఎల్లయ్య, లింగయ్య, శ్రీను, పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ప్రారంభం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీలో మంగళవారం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను సర్పంచ్ రుద్రమ్మశ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నాగార్జునసాగర్ : నందికొండలోని హిల్‌కాలనీలోగల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు మంగళవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సైదాబీ, మూడో వార్డు కౌన్సిలర్ శిరీషామోహన్‌నాయక్ ఆర్పీ నాగమణి చొరవతో పౌష్టికాహారం పంపిణీ చేశారు. పాలు, గుడ్లు వారం రోజులకు సరిపడా పంపిణీ చేశారు. త్వరలోనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారమవుతాయని వారు తెలిపారు.

21మంది బైండోవర్

కొండమల్లేపల్లి : 2014 ఎన్నికల సందర్భంగా వివిధ కారణాలతో కేసులు నమోదైన మండలంలోని కొర్రోనితండాకు చెందిన 21మందిని మంగళవారం తహసీల్దార్ దివ్యారెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

వేములపల్లి : ఇటీవల మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన 200 మంది సీపీఎం నాయకులు బీఆర్‌ఎస్ చేరారని చేస్తున్న అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని సీపీఎం మండల కమిటీసభ్యులు శీలం చిన్నసైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, మారయ్య, పద్మ, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ : మిర్యాలగూడ జిల్లా సాధనలో భాగంగా నేడు నిర్వహించే పట్టణ బంద్‌ను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నేడు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు నిర్వహించే బంద్‌లో పట్టణంలోని వర్తక, వ్యాపార, వాణిజయ వర్గాలు, కార్మికులు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఖాదర్, ఉదయ్‌భాస్కర్, ఉబ్బెపల్లి మధు, అమృతం సత్యం, ఎండీ.సలీం పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యంతో గ్రూప్ -1 ప్రిలిమ్స్ రద్దు

కొండమల్లేపల్లి : టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు అయినట్లు యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కలమూరి పరుశురాం అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లిలోని క్రాంతి జూనియర్ కళాశాలలో నిరుద్యోగులపై టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గణేశ్, దేవా, రాజు, భరత్, అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఎమ్మెల్యే పరామర్శ

మిర్యాలగూడ : ఇటీవల మహారాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడకు చెందిన ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనర్ వెంకటేశ్వర్లు కుమారుడు కన్నెబోయిన యోగేష్‌యాదవ్ తీవ్రంగా గాయపడగా సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి యోగేష్‌ను పరామర్శించారు. ఆయన వెంట ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబునాయక్, నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన గుడుగుంట్ల శ్రీనుకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. దీంతో మంగళవారం స్థానికులతో సమాచారం తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ గ్రామంలో శ్రీను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి, సైదులు, నవీన్, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతిని మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


మిర్యాలగూడ : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు


మిర్యాలగూడ : చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ వెంకటగిరి


మిర్యాలగూడ అర్బన్ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు, బీఎల్‌ఆర్


దేవరకొండ ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్


మిర్యాలగూడ అర్బన్ : చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి


పెద్దవూరలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


నందికొండలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి


హాలియా మున్సిపాలిటీలో ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది


హాలియాలో ఐలమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుమతిపురుషోత్తం


త్రిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో..


మిర్యాలగూడ : బీసీ సంఘం ఆధ్వర్యంలో..


మాడుగులపల్లిలో..


అడవిదేవులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బోటిమీదితండా వద్ద రూ.1.17కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, చౌళ్లతండా వద్ద రూ.1.40కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, ప్రసాద్, సుమన్ నాయక్, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక

చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌కు చెందిన వీరముష్టి సంఘం నాయకులు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు పులిరాజు, నర్సింహా, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

దేవరకొండ : ఈనెల 29న దేవరకొండ నియోజకవర్గంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ పర్యటనను విజయవంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29న కొండమల్లేపల్లి,దేవరకొండ మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం దేవరకొండ పట్టణంలోని గిరిజన భవనంలో నిర్వహించే సమావేశంలో మంత్రి పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నేనావత్ రాంబాబునాయక్, కేతావత్ బాలు, మారుపాకల సురేష్‌గౌడ్, పస్నూరి యుగేందర్‌రెడ్డి, టీవీఎన్ రెడ్డి, రమావత్ దస్రునాయక్, లోకసాని తిరుపతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ముత్యాల సర్వయ్య, తదితరులున్నారు..

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

● ఆర్డీఓ శ్రీరాములు

దేవరకొండ : సెక్టోరియల్ అధికారులు రానున్న ఎన్నికల నేపథ్యంలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిషత్ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని మండలాలకు సంబంధించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సెక్టోరియల్ అధికారులు విధిగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలఅన్నారు. అక్కడి మౌలిక సదుపాయాలు, సమస్యలు, వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే 308పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 30మంది సెక్టోరియల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు గాను రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శర్మ, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

హామీల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన బీఆర్‌ఎస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గట్టుమీదితండాలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై గడపగడపకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీజేపీతోనే అవినీతి రహిత పాలన సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాండునాయక్, నాయకులు నగేష్, కొర్ర రామ్మూర్తి, సూర్య, శంకర్, నరేష్, రేడ, సేవ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈ కేవైసీ తప్పనిసరి

చందంపేట : రేషన్‌కార్డుదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తహసీల్దార్ రాములు అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 34 చౌక ధరల దుకాణాల పరిధిలోని ఆహార భద్రత కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరూ వేలిముద్రలు తీసుకొని ఈ కేవైసీ అప్‌డేట్ చేయాల్సిందిగా డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్, కార్యదర్శి శ్రీనివాస్, డీలర్లు పాల్గొన్నారు.

న్యాయం జరిగేంత వరకు ఉద్యమం

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 15వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్‌లు అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం అంగన్‌వాడీలు బోనాలతో పాటు బతుకమ్మలను ఎత్తుకొని రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రాంమ్మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ సయీద్, సీపీఎం మండల కార్యదర్శి మూడావత్ రవినాయక్, మంగారెడ్డి, సీపీఐ వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు పార్వతి, జూలకంటి మల్లేశ్వరీ, ప్రమీల, నిర్మల, రాణి, తూడి అరుణ, స్వరాజ్యం, రాధాబాయి, సైదాబి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం

హాలియా : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేత వరకు నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు అన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హాలియా పట్టణంలో అంగన్‌వాడీ ఉదోగ్యులు చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.


మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మణెమ్మ, సుగుణమ్మ, యాదమ్మ, శారద, వసుందర, ఫర్వీన్, శాంతమ్మ, ఎల్లమ్మ, శ్రీదేవి, రజిత, నీలా, సుధా తదితరులు ఉన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడి

కొండమల్లేపల్లి : న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపటిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మినీ టీచర్లు మంగళవారం కొండమల్లేపల్లిలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోట్ల శోభ, నిర్మల, విజయ లక్ష్మి, అనురాధ, అంజలి, అనిత, కల్యాణి, సుజాత, పార్వతి, నస్రీన్, కవిత, అనిత, నాగమణి, అలివేలు, మంగ, వెంకటమ్మ, భారతమ్మ, బుచ్చమ్మ, విజయ, మేరి, నారమ్మ, లక్ష్మి, జ్యోతి, పార్వతమ్మ, ధనమ్మ పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు ఇవ్వాలని సమావేశం బహిష్కరణ


నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ గోవర్ధని, ఎంపీటీసీలు

వేములపల్లి : అర్హులకు అందాల్సిన సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అందుతున్నాయంటూ మండల సర్వసభ్యసమావేశాన్ని కాంగ్రెస్, సీపీఎం ఎంపీటీసీలు బహిష్కరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు కాకుండా అధికార పార్టీకి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అందుతున్నాయని ఆరోపిస్తూ ఆమె సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపింది. ఆమెకు మద్దతుగా వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీపీ పుట్టల సునీత, ఎంటీపీసీ పల్లా వీరయ్యలు సైతం సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపి అక్కడే నిరసన వ్యక్తం చేసి బయటకు వెళ్లిపోయారు. దీంతో చేసేదేమి లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎంపీపీ పుట్టల సునీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సంగీత, సూపరింటెండెంట్ నర్సింహా, ఏవో రుషేంద్రమణి, వైద్యాధికారి సుచరిత, పశువైద్యాధికారి సందీప్, ఏఈలు ఆదినారాయణ, చిన్నినాయక్, నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం అందించాలి

మిర్యాలగూడ అర్బన్ : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఏరియా ఆస్పత్రిలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లకు ఆయన మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు గౌతంరెడ్డి, మంగారెడ్డి, రవినాయక్, స్వర్ణ, తాహెరా, పాల్గొన్నారు.

వేములపల్లి : ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేసి ఆదుకోవాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఎదుట సమ్మె చేస్తున్న వారికి ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, శ్రీనివాస్, వెంకన్న, విఘ్నేశ్వరి, రజిత, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : తమ సమస్యల పరిష్కారం కోసం ఆశాలు దామరచర్లలో చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు లింగానాయక్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దయానంద్, కోటయ్య, మహేశ్వరి, ఇందిరా, జయమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దవూర : ఆశా వర్కర్లకు నెలకు రూ.18వేల వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల నిరవధిక సమ్మెలో సోమవారం మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటమ్మ, పాల్గొన్నారు.


పెద్దవూరలో మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

మిర్యాలగూడ : రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, వెంకన్న, ఎండీ.సలీం, సురేందర్‌రెడ్డి, బక్కారెడ్డి, సైదులు, హరిప్రసాద్, ఆరిఫ్, బసవయ్యగౌడ్, ఇమ్రాన్, శ్రీనివాస్ ఉన్నారు.


మాట్లాడుతున్న రఘువీర్‌రెడ్డి, చిత్రంలో శంకర్‌నాయక్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

మిర్యాలగూడ : మండలంలోని బోట్యానాయక్‌తండాకు చెందిన రమావత్ నీలమ్మకు మంజూరైన రూ.2లక్షల చెక్కును, బాదలాపురంకు చెందిన పూసపాటి సైదమ్మకు మంజూరైన రూ.లక్ష చెక్కును, జంకుతండాకు చెందిన ఎస్‌కె.చాంద్‌పాషాకు మంజూరైన రూ.18వేల చెక్కును ఆయన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందే విధంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండలు, అశోక్‌రెడ్డి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు చెక్కు అందజేస్తున్న చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి

బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తికి రిమాండ్

నిడమనూరు: బాలికను కిడ్నాప్ చేసి పెండ్లి చేసుకుని శారీరకంగా హింసించిన రూపాని సాంబను మంగళవారం రిమాండ్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. మండలంలోని ముప్పారంకు చెందిన రూపాని సాంబ అనే యువకుడు జూలై 25న మైనర్ బాలికను కిడ్నాప్ చేసి వివాహం చేసుకున్నాడని, బాలికను శారీరకంగా హింసించాడని తెలిపారు. మైనర్ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు జూలై 25న రూపాని సాంబపై కిడ్నాప్, చైల్డ్ మ్యారేజ్ యాక్టు, రేప్ కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైనట్లు తెలిపారు. దర్యాప్తు పూర్తి చేసి మంగళవారం రూపాని సాంబను కోర్టుకు హాజరుపరుచగా జడ్జి అతడిని రిమాండ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట నిడమనూరు ఎస్‌ఐ గోపాల్‌రావు ఉన్నారు. మైనర్ బాలికలను వేధించినా, ప్రలోభాలకు గుచేసినా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

హాలియా : అనుముల మండలం హజారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రత్న తిరుపతి అంగన్‌వాడీ స్కూల్ ఎదుట ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని ఆ ప్రభుత్వ భూమిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఎంపీడీఓ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. రత్న తిరుపతి అంగన్‌వాడీ స్కూల్ వద్ద ప్రభుత్వ భూమిలో ఉన్న డ్రైనేజీ కాల్వను కొందరు వ్యక్తులు జేసీబీ వాహనంతో ధ్వంసం చేసి ప్రభుత్వ భూమిలో ఉన్న హద్దు రాళ్లను తొలగించి భూమిని కబ్జా చేశారన్నారు. పల్లె పకృతివనం, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు పై వ్యక్తులు నిరాటంకం కలిగిస్తూ ప్రభుత్వ భూమి తమదేనని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన విషయంపై జిల్లా కలెక్టర్, డీపీఓ, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైన ఉన్నతాధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మాడుగులపల్లి : కిశోర బాలికలు, విద్యార్థినులు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని తోపుచర్ల జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి సూచించారు. మంగళవారం ఆ పాఠశాల విద్యార్థినులకు ఐసీడీఎస్ అధికారులతో కలిసి పౌష్టికాహారం ఆవశ్యకతపై ఆమె అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రజిని, నాగమణి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సాంబశివారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


మిర్యాలగూడ టౌన్ : ప్రతిభ చాటిన విద్యార్థులు

హాలియా : సిద్దిపేటలో ఈనెల 24న నిర్వహించిన జాతీయస్థాయి షాడోఖాన్ కరాటే పోటీల్లో స్థానిక హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్‌రావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో చక్కటి ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ సైదులు, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ తడకమల్ల శ్రీనివాసులు, ప్రిన్స్‌పాల్ గోపినాయర్, పీఈటీ రాంబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లో ఈనెల 24తేదీన 21వ జాతీయ స్థాయి కరాటే పోటీలో పట్టణంలోని శాస్త్ర స్కూల్ విద్యార్థులు కటాఫ్ విభాగంలో ప్రతిభాను కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మోహన్ కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ జాతీయ స్థాయిలో పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుచుకోవడంతో పాటు కటాఫ్ విభాగంలో గోల్డ్ మెడల్‌ను జయంత్‌సాయి, ఈ అఖిలేష్, వరుణ్‌తేజ, తీర్థపూజ, ఆనందరూప, సిల్వర్ మెడల్‌లో గ్రేసి, భవ్యశ్రీ, గీతిక, చైతన్య, సంయుక్త, బ్రౌన్ మెడల్స్‌లో నిక్షిత, ప్రణశ్రీకర్, హర్షితలను ప్రతిభా ను కనబరిచారని తెలిపారు. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభాను కనబరిచిన విద్యార్థులను పాఠశాల అధ్యపక బృందం ప్రత్యేకంగా అభినందించింది. అభినందించిన వారిలో కరాటే మాస్టర్ రామకృష్ణా నాయక్, పీఈటీ జగన్, జానికిరాములు, కృష్ణవేణి పాల్గొన్నారు.